# గొర్రెల పెంపకం

## నమూనా ప్రాజెక్ట్



శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం

తిరుపతి

# గొర్రెల పెంపకం
## నమూనా ప్రాజెక్ట్


### సంకలనం

నిరంతర పశువైద్య విద్య మరియు
సమాచార కేంద్రం

**శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం**

**తిరుపతి**

# తొలిపలుకు




రైతాంగం పశువుల పెంపకంలో పరిశోధనల సారాన్ని ఆకళింపు చేసుకుని తదనుగుణంగా అవసరానికి తగ్గట్లుగా మార్పులు చేర్పులు ఆచరిస్తే పశుపోషణ లాభసాటియైన వృత్తి అవుతుంది. రైతు స్వీయ అనుభవానికి నూతన సాంకేతిక పరిజ్ఞానం తోడైతే రైతు నికరాదాయం పెరిగే అవకాశం ఉంది.

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు వాస్తవిక దృష్టితో విశ్లేషించుకుంటూ, పరిష్కారాలను అన్వేషించి, ఫలితాలను రైతులకు అందించడమే ప్రధాన ధ్యేయంగా శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం కృషి చేస్తున్నది. ఈ పుస్తకములో పొందుపరచిన నూతన శాస్త్రీయ పద్ధతులను, కాలానుగుణ యాజమాన్య పద్ధతులను రైతులు ఆచరించి, తద్వారా పశువులు, జీవాలు, సీమపందులు, కోళ్ళు మరియు చేపల పెంపకాన్ని లాభసాటిగా తీర్చిదిద్దుకోగలరని ఆశిస్తున్నాను.

పశుపోషణ మరియు అనుబంధ రంగాలు లాభ సాటిగా ఉండాలంటే పశు ఆరోగ్య పరిరక్షణ, యాజమాన్య పద్ధతులపై విషయ పరిజ్ఞానం మరియు శాస్త్రీయ విజ్ఞానం అత్యంత కీలకమైనది. దీనిని సరియైన పద్ధతిలో సరళమైన భాషలో రైతులకు చేరువ చేసే ప్రయత్నమే ఈ పుస్తకం. పశుపోషకులందరికీ ఈ శాస్త్రీయ పరిజ్ఞానం ఉపయోగపడి, వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని ఆశిస్తూ...

మీ



(డా॥ వి. పద్మనాభ రెడ్డి)

ఉపకులపతి

# గొర్రెల పెంపకం
## జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి వారి నియమావళి

### గొర్రెల పెంపకం ఎందుకు చేపట్టాలి?

గొర్రెల పెంపకం వలన అనేక ఉపయోగములు ఉన్నాయి. మాంసం, ఉన్ని, పాలు, చర్మం మొ॥ ఉత్పత్తులు గొర్రెల ద్వారా లభించును. ముఖ్యంగా వర్షాభావ ప్రాంతాలలో మరియు పర్వత శ్రేణులలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గొర్రెల పెంపకం ఒక ముఖ్యపాత్ర పోషిస్తున్నది. ఉన్ని మరియు జీవాల అమ్మకం ద్వారా గొర్రెల కాపరులకు గొర్రెల పెంపకం ఒక ఆధారపడదగ్గ ఆదాయపు వనరు.

### గొర్రెల పెంపకం వల్ల లాభాలు

1) ఖరీదైన గృహ వసతి సౌకర్యాలు అక్కర్లేదు. కనీస గృహ వసతి ఉంటే సరిపోతుంది. అలాగే పోషణకు కనీస లేబర్ సరిపోతుంది.

2. ఫారం స్థాపించుటకు కావలసిన గొర్రెల మంద తక్కువ ధరలో లభిస్తుంది. అంతేకాకుండా త్వరితగతిన పిల్లలు పుడతాయి.

3. మేతను పూర్తిగా వినియోగించుకొనే సామర్థ్యం కలిగి, మాంసం మరియు ఉన్నిగా మార్చే శక్తి కలిగినవి.

4. ఇతర పశువుల వలే కాకుండా గొర్రెలు లభించిన అన్ని మేతలను తిని జీర్ణించుకుంటాయి. కాబట్టి ఇవి కలుపు మొక్కల నివారణలో బాగా ఉపయోగపడతాయి.

5. మేకలవలే గొర్రెలు వృక్షాలను నాశనం చెయ్యవు.

6. గొర్రెల నుండి మూడు మార్గాల ద్వారా ఆదాయం లభిస్తుంది. అవి మాంసం, ఉన్ని మరియు ఎరువు.

7) గొర్రెల పెదవుల నిర్మాణం వల్ల పొలాలలో కుప్ప నూర్చిన తర్వాత మిగులు ధాన్యాలను తింటాయి. అలాగే వ్యర్థ పదార్థాలను కూడా ఉత్పత్తులుగా మారుస్తాయి.

8) భారత దేశంలో గొర్రె మాంసం పై ఏ విధమైన అపోహలు లేవు, కాబట్టి మాంసం కొరకు మేలైన గొర్రె జాతుల అభివృద్ధి సాధ్యమవుతుంది.

### గొర్రెల పెంపకం అభివృద్ధికి అవకాశాలు మరియు జాతీయ ప్రాముఖ్యత

గొర్రెల పెంపకం సమాజంలోని అల్పాదాయ వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసే ఒక జీవనభృతి. పశుకామందులందరిలో గొర్రెల కాపరులు నిరుపేద వర్గం.

వ్యవసాయ ఆధారిత దేశపు ఆర్థిక స్థితిలో గొర్రెల పెంపకం ప్రాముఖ్యతని గుర్తించి కేంద్రీయ గొర్రెలు మరియు ఉన్ని పరిశోధనా సంస్థని రాజస్థాన్ రాష్ట్రంలోని అవికానగర్‌లో భారత ప్రభుత్వం స్థాపించినది. వివిధ వాతావరణ పరిస్థితులలో నాణ్యమైన ఉన్నిని ఉత్పత్తి చేసే గొర్రె జాతుల అభివృద్ధి, మరియు సాంద్ర పద్దతిలో 6 నెలల వయస్సులో 30 కేజీల బరువు తూగేటట్లుగా మాంసపుజాతి గొర్రె జాతుల అభివృద్ధి లక్ష్యంగా పై కేంద్రం స్థాపించబడినది. తదుపరి వివిధ అభివృద్ధి పథకాలు చేపట్టబడినవి. వర్షాభావ ప్రాంతాల అభివృద్ధి పథకం, చిన్న, సన్నకారు మరియు వ్యవసాయ కూలీల అభివృద్ధి మొ॥ పథకాల ద్వారా గొర్రెల పెంపకం ప్రోత్సహించబడినది. వ్యవసాయ ఋణవిధానం రూపకల్పన, ప్రణాళిక మరియు అమలులో జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి (నాబార్డు) బ్యాంకు అగ్రస్థానం పోషిస్తున్నది. వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధి కోసం పెట్టుబడి మరియు ఉత్పత్తి ఋణాలు అందించే వివిధ సంస్థలకు రీఫైనాన్స్ చేస్తోంది. క్రొత్త గొర్రెల ఫారాలను ప్రారంభించుటకు నాబార్డ్ ఇతర సంస్థలకు రిఫైనాన్స్ సదుపాయం కల్గిస్తోంది. రైతులు ఋణాలు పొందుటకు దగ్గరలోని వాణిజ్య, సహకార లేదా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ద్వారా ధరఖాస్తు చేసుకోవాలి. బ్యాంకుకు సంబంధించిన సాంకేతిక అధికారి లేదా మేనేజర్ ఆసక్తి ఉండి ఋణాన్ని పొందగోరే రైతులకు ప్రాజెక్ట్ రిపోర్టు తయారు చేయడంలో సహాయ సహకారాలు అందిస్తారు.

వాణిజ్య పరంగా పెద్దస్థాయిలో గొర్రెల ఫారం ప్రారంభించువారు వివరణాత్మక నివేదికను సమర్పించవలసి ఉంటుంది. దీని కొరకు నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ఉపయోగించుకోవచ్చును. గొర్రెల కొనుగోలు, షెడ్డు నిర్మాణం, పరికరాల కొనుగోలు మొ॥ వాటికి ఋణం లభిస్తుంది. అయితే భూమి కొనుగోలుకు ఋణం లభించదు.

**పథక సూత్రీకరణ:**

స్థానిక పశుసంవర్థక శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలు/ యూనియన్ / సమాఖ్యలలోని సాంకేతిక వ్యక్తులు లేదా వాణిజ్యపరంగా చేపట్టిన రైతులను సంప్రదించి లబ్దిదారులు పథకాన్ని తయారు చెయ్యవచ్చు. అలాచేసే ముందు, దగ్గరలోని అభ్యుదయ రైతుల గొర్రెల ఫారాలు, ప్రభుత్వ ఫారాలు, పశువైద్య విశ్వ విద్యాలయ ఫారాలు సందర్శించి, చర్చించి లాభనష్టాలను బేరీజు వేసుకోవడం మంచిది. క్షేత్రస్థాయిలో గొర్రెల పెంపకం పై శిక్షణ మరియు అనుభవం ఎంతో అవసరం .రాష్ట్ర ప్రభుత్వ గొర్రెల మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య ద్వారా స్థాపించబడిన

గ్రామస్థాయి గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలు ప్రత్యేకించి జీవాలు మరియు ఉన్ని అమ్మకంలో సహకరిస్తాయి. ప్రారంభించే గొర్రెల ఫారంలు సహకార సంఘాలు లేదా పశుసంవర్ధక సంస్థలు లేదా గొర్రెల అభివృద్ధి సంస్థల సమీపంలో ఉండేలా చూసుకోవాలి.

స్కీము తయారు చేసేటప్పుడు భూమి వివరములు, పశువుల సంతలు, నీటి లభ్యత, దాణా, మేత, పశువైద్యచికిత్స, సంతానోత్పత్తి సౌకర్యాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం మరియు గొర్రెల పెంపకం దారుల సంఘం / యూనియన్ / సమాఖ్య నుండి లభించే సహాయ సహకారాల వివరాలు పొందుపరచాలి. అలాగే పథక రూపకల్పనలో కొనబోయే జాతి మరియు సంఖ్యా వివరములు, వాటి ఉత్పాదకశక్తి, వాటి ఖరీదు మరియు కావలసిన ముడి పదార్థాలు,ఉత్పత్తి ఖర్చు వివరములు వివరణాత్మకంగా పొందుపరచాలి.

ఈ వివరంలు ఆధారంగా మొత్తం ప్రాజెక్ట్ ఖరీదు, లబ్దిదారుని వాటా, బ్యాంకు నుండి పొందగోరే ఋణం, వార్షిక వ్యయ అంచనా, ఆదాయం, లాభనష్టాల పట్టిక, ఋణం తిరిగి చెల్లించే కాలవ్యవధి వివరములు మొ॥ వాటిని లెక్కించి, ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో పొందుపరచాలి.

**మంచి పథకానికి కావలసినవి**

నాబార్ట్ వారు గొర్రెల అభివృద్ధి పథకానికి కావలసిన వివిధ అంశాల జాబితా తయారుచేశారు. అన్ని వివరములలో కూడిన ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను దగ్గరలోని బ్యాంకులో సమర్పించాలి. బ్యాంకు అధికారులు ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయడంలో గాని, ధరఖాస్తు తయారు చేయడంలో సహాయం చేస్తారు. ఆ విధంగా సమర్పించిన ప్రాజెక్ట్ నివేదికను బ్యాంకు వారు సాంకేతిక సాధ్యత మరియు ఆర్థిక మనుగడ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు.

**సాంకేతిక సాధ్యాసాధ్యాలు:**

1) పశువైద్యశాల , గొర్రెల అభివృద్ధి ఫారంలు, ఉన్ని సేకరణ కేంద్రం, ఋణాన్ని మంజూరు చేసే బ్యాంకు మొ॥నవి ఎంత సమీపంలో ఉన్నాయి.
2) దగ్గరలో ఉన్న పశువుల సంతలలో నాణ్యమైన గొర్రెల లభ్యత
3) రైతు శిక్షణా సౌకర్యాలు
4) పచ్చిక బయళ్ళ లభ్యత
5) పశువైద్య చికిత్స సేవలు, గొర్రెల అభివృద్ధి కేంద్రాలు, మార్కెటింగ్ సదుపాయాల లభ్యత.

**ఆర్ధిక మనుగడ** ఈ క్రింది అంశాలు పరిగణిస్తారు.

1) ప్రాజెక్ట్ యూనిట్ విలువ
2) దాణా, మేతల ఖర్చు, పశువైద్య చికిత్స, బీమా, ఉన్ని కత్తిరింపు ఖర్చులు
3) జీవాలు, ఉన్ని, ఎరువుల అమ్మకపు విలువ
4) నగదు ప్రవాహ విశ్లేషణ
5) అసలు మరియు వడ్డి తిరిగి చెల్లింపు ప్రణాళిక. అలాగే ఋణం కొరకు దరఖాస్తు, భద్రత మరియు లబ్దిదారుని వాటా ధనం అంశాలు కూడా పరిశీలిస్తారు. సాంకేతిక మరియు ఆర్ధిక సాధ్యా సాధ్యాలపై అవగాహన కోసం ఫారం పెట్టే ప్రాంత క్షేత్రస్థాయి అధ్యయనం చేపడతారు.

**బ్యాంకు ఋణ మంజూరు మరియు పంపిణి**

పై అంశాలను క్షుణంగా పరిశీలించిన పిమ్మట బ్యాంకు ఋణాన్ని మంజూరు చేస్తుంది. ఋణాన్ని దశల వారిగా పంపిణి చేస్తారు. అంటే షెడ్ల నిర్మాణం, పరికరాల కొనుగోలు, పశువుల కొనుగోలు మొ॥ నిర్ధిష్ఠ ఆస్తులు సమకూర్చిన తర్వాత ఋణ తుది వినియోగం పరిశీలించబడుతుంది. బ్యాంకు వారి తనిఖీ నిరంతరం ఉంటుంది.

**సాధారణ ఋణ నిబంధనలు:**

**1) యూనిట్ ధర :** నాబార్డు ప్రాంతీయ కార్యాలయం వారి ఆధ్వర్యంలో ప్రతి 6 నెలలకొకసారి అభివృద్ధి సంస్థలు, వాణిజ్య మరియు సహకార బ్యాంకుల ప్రతినిధులతో కూడిన కమిటి యూనిట్ ధరను నిర్ధారిస్తుంది. ఈ విధంగా నిర్ధారించబడిన యూనిట్ ధరను వివిధ బ్యాంకులకు మార్గదర్శకత్వం కోసం తెలుపుతారు.

**2) లబ్ధిదారుల ఋణం పై వడ్డీ రేటు :-**

భారత రిజర్వు బ్యాంకు మార్గ దర్శకాలకు లోబడి వివిధ బ్యాంకులు మరియు సంస్థలకు తమ లబ్దిదారులకు ఇచ్చే ఋణం పై వడ్డీశాతం నిర్ణయించే వెసులు బాటు కలదు. ఇక్కడ పొందు పరచబడిన నమూనా ప్రాజెక్టు రిపోర్టులో 12% వడ్డీగా తీసుకొని లెక్కలు వేయడం జరిగినది.

**3. లబ్ధిదారుని వాటా (మార్జిన్ మనీ)**

నాబార్డు వారు లబ్దిదారులను మూడు రకాలుగా విభజించారు. సబ్సిడీ లేని సందర్భంలో ఈ క్రింద పేర్కొన్న విధంగా లబ్దిదారుల వాటాను వసూలు చేస్తారు.

| వ.నెం | వర్గం | లబ్దిదారుని వాటా |
|---|---|---|
| 1. | చిన్నకారు రైతులు | 5% |
| 2. | మధ్యస్థ రైతులు | 10% |
| 3. | పెద్ద రైతులు | 15% |

**4. భద్రత :**

నాబార్డ్ / భారత రిజర్వ్ బ్యాంక్ వారి మార్గదర్శకాలకు అనుగుణంగా ఉంటుంది.

**5. ఋణం తిరిగి చెల్లించే కాలం :**

ఋణం తిరిగి చెల్లించే కాలం స్థూల మిగులు ఉత్పత్తిపై ఆధారపడి ఉంటుంది. ఋణాన్ని అర్ధ సంవత్సర / సంవత్సర వాయిదా పద్ధతిలో 5–6 సంవత్సరాల కాలంలో తీర్చవలయును. అదనంగా ఒక సంవత్సర కాలం ఇస్తారు.

# గొర్రెల పెంపకం
# (20 గొర్రెలు + 1 గొర్రెపోతు)

**1. యూనిట్ ఖరీదు**

| | |
|---|---|
| ఎ) 20 గొర్రెల ఖరీదు రూ॥1200/-ల చొప్పున | 24,000 |
| బి) 1 గొర్రెపోతు ఖరీదు రూ॥1600/-ల చొప్పున | 1,600 |
| సి) షెడ్డు, పరికరములు మరియు ఇతర ఖర్చులు | 3,000 |
| డి) మొత్తం విలువు | 28,600 |
| ఇ) మార్జిన్ సొమ్ము (మొత్తం ఖరీదులో 15%) | 4,300 |
| ఎఫ్)బ్యాంకు ఋణం | 24,300 |

**2. ఆర్థిక మరియు సాంకేతిక ప్రమాణాలు**

1) సంవత్సరం వయస్సు గొర్రె ఖరీదు రూ॥1200 మరియు గొర్రె పోతు ఖరీదు రూ॥1600/- గా పరిగణించబడినది.

2) రెండు ఈతల మధ్య కాలం 12 నెలలుగాను, పిల్లలు పుట్టుశాతం 75 గా యరియు ఆడ, మగ పిల్లల నిష్పత్తి 50:50 గాను పరిగణించడమైనది.

3) పిల్లలలో మరణ శాతం 10 గాను, పెద్దవాటిలో 5% గాను పరిగణించడమైనది.

4) ఆడ గొర్రెలను మందలో ఉంచివేసి, మగ గొర్రెలను 8-9 నెలల వయస్సులో అమ్మవేసినట్లుగా భావించడమైనది.

5) మూడవ సంవత్సరం నుండి 20 శాతం గొర్రెలను ఏరివేయడమైనది.

6) ప్రతి పెద్ద జీవానికి సంవత్సరానికి రూ॥4/-ల చొప్పున పచ్చి బయిళ్ళలలో మేత ఖర్చుగా భావించడమైనది.

7) ప్రతి గర్భస్థ జీవానికి 250 గ్రాములు రోజుకు చొప్పున 30 కేజీల దాణా, ప్రతి కేజీ దాణా ఖరీదు రూ॥5/-లుగా పరిగణించడమైనది.

8) బీమా శాతం 4 గాను, ప్రతి జీవానికి సంవత్సరంనకు పెద్దవానికి రూ॥10/గాను, పిల్లలకు రూ॥ 5/-గాను సంవత్సరానికి పశువైద్య ఖర్చుగా పరిగణించడమైనది.

9) సంవత్సరంలో రెండుసార్లు ఉన్ని కత్తిరించబడుతుంది. ప్రతి పెద్ద జీవం సంవత్సరానికి 1.2 కేజీల ఉన్ని మరియు గొర్రె పిల్ల 600 గ్రాములు ఉన్ని ఉత్పత్తి చేస్తాయి. ఉన్ని కత్తిరింపు ఖర్చు ప్రతి జీవానికి రూ॥2/-గాను, ఉన్నిఖరీదు రూ॥40/- కేజిల గాను పరిగణించడమైనది.

10) పొట్టేలు పిల్ల మార్కెట్ ధర రూ'॥800/-లుగాను, పెద్ద జీవం రూ॥1000/-లుగాను, పెద్ద పొట్టేలు ఖరీదు రూ॥1200/-లుగాను పరిగణించడమైనది. చివరకు మిగిలిన జీవాల ఖరీదును నగదు ప్రవాహ పట్టిక లెక్కింపులో పరిగణించడమైనది.

11) రాత్రి వేళ్ళలో ఎరువు కోసం పొలంలో మందలను నిలిపినందులకు రూ॥8/-లు ప్రతి గొర్రెకు లెక్కకట్టడమైనది. సంవత్సరంలో 6 నెలల కాలం ఆ విధంగా పొలంలో ఉంచినట్లుగా భావించడమైనది.

12) ఆదాయ వ్యయాలు, ప్రారంభపు జీవాల సంఖ్య ఆధారంగా లెక్కించడమైనది.

**సి) గొర్రెల మంద అభివృద్ధి అంచనా**

| | | |
|---|---|---|
| 1) | గొర్రె పిల్లలు పుట్టు శాతం | 75 |
| 2) | పెద్ద జీవాలలో మరణ శాతం | 5 |
| 3) | పిల్లలలో మరణ శాతం | 10 |

4) పొట్టేలును ప్రతి రెండు సంవత్సరాల తరువాత మార్చి వేయబడినది

5) అన్ని ఆడ గొర్రె పిల్లలను మందలో ఉంచివేయడమైనది. పొట్టేలు పిల్లలను 8-9 నెలల వయస్సులో అమ్మివేయడమైనది.

6) రెండు ఈతల మధ్యకాలం - ఒక సంవత్సరం

**డి. నగదు ప్రవాహ పట్టిక**

| అంశాలు | సంవత్సరాలు | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. ఖర్చులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| ఎ) మూలధనం | 28600 | | | | | |
| బి) పొట్టేలు ఖరీదు | | | 1600 | | 1600 | |
| సి) దాణా ఖర్చు | | | | | | |
| 1) పచ్చిక బయిళ్ళలో మేత ఖర్చు | 84 | 80 | 104 | 108 | 118 | 120 |
| 2) దాణా ఖర్చు | 562 | 675 | 750 | 712 | 787 | 825 |
| డి) బీమా ఖర్చు | 1024 | 928 | 1024 | 1022 | 1120 | 1168 |
| ఇ) పశువైద్య ఖర్చు | 265 | 250 | 250 | 275 | 805 | 310 |
| ఎఫ్) ఉన్ని కత్తిరింపు ఖర్చు | 50 | 64 | 76 | 85 | 90 | 95 |
| మొత్తం ఖర్చులు | 30585 | 1920 | 3804 | 2252 | 4048 | 2518 |

| 2. ప్రయోజనాలు | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఎ) ఉన్ని అమ్మకపు విలువ | 1512 | 1164 | 1668 | 1716 | 1716 | 1740 |
| బి) పొట్టేల పిల్లల అమ్మకం | - | 4800 | 4800 | 6300 | 6400 | 8000 |
| సి) ఏరివేసిన జీవాల ఖరీదు | - | | 5200 | 5020 | 8200 | 8000 |
| డి) రాత్రి వేళ్ళలో పొలంలో నిలుపుదల విలువ | 1008 | 960 | 1247 | 1295 | 1392 | 1400 |
| ఇ) మిగులు జీవాల విలువ | | | | | | 50200 |
| మొత్తం లాభం | 2520 | 6924 | 12915 | 13145 | 17708 | 69300 |
| నికర లాభం | -28065 | 5004 | 9111 | 10893 | 13660 | 66862 |

3) బి.సి.ఆర్ / ఎన్.పి.డబ్ల్యూ / ఇ.ఆర్.ఆర్./ ఎన్.పి.వి. (15%)

| | |
|---|---|
| ఖర్చులు | 34937 |
| లాభం | 62233 |
| యన్.పి.డబ్ల్యూ | 27296 |
| ఐ.ఆర్.ఆర్ % | 40 |

**తిరిగి చెల్లించు పట్టిక**

బ్యాంకు ఋణం రూ॥ 24,300

వడ్డీ రేటు = 12%

| వివరాలు | సంవత్సరాలు | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | |
| ఎ) స్థూల మిగులు | 535 | 5004 | 9111 | 10893 | 13680 | 66862 |
| బి) ఋణం | 23400 | | | | | |
| సి) వడ్డీ రేటు | 12% | | | | | |
| డి) వడ్డీ | 2916 | 3266 | 2880 | 2460 | 1800 | 1800 |
| ఇ) అసలు | | 308 | 4000 | 5000 | 7000 | 8000 |
| ఎఫ్) తిరిగి చెల్లించునది మిగులు × అసలు | | 24000 | 20000 | 15000 | 8000 | - |
| జి) నికర మిగులు | | 1439 | 2231 | 3493 | 4890 | 58202 |

శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం

డా॥ వై.ఎస్.ఆర్. భవన్, తిరుపతి - 517 502. చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్: (0877) 2248006, 2248068, 2248155, 2248621
ఫ్యాక్స్ :(0877) 2249222 వెబ్‌సైట్ : www.svvu.edu.in